కొలువుదీరిన గణనాథులు..

జిల్లా ప్రజలు వినాయక చవితిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. నవరాత్రి వేడుకల నేపథ్యంలో పల్లెలు, పట్టణాలలో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. విభిన్న ఆకృతుల్లో ఉన్న విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రతీ ఇంటా గణపయ్యలను ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించారు. దీంతో వాడవాడలా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. - ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ ఆగస్టు 28


ఇబ్రహీంపట్నం : సాయిరాంనగర్ కాలనీలో వినాయక మండపం వద్ద పూజలు


చేవెళ్ల మండల కేంద్రంలో...


మహేశ్వరం : తుక్కుగూడలో వినాయకుని వద్ద భక్తులు


నిండుకుండలా షాబాద్ మండలంలోని తాళ్లపల్లి వాగు

ముసురేసింది

చిరుజల్లులతో జనం అవస్థలు

- పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం
- జేపీఎన్ నగర్‌లో అత్యధికంగా 36.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాను ముసురు కమ్మేసింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు ముసురు, చిరుజల్లులతో జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వినాయక చవితి రోజున పొద్దంతా వర్షం కురియడంతో భక్తులు గొడుగులు చేతపట్టుకుని గణేష్ విగ్రహాలను కొని తెచుకున్నారు. పలు ప్రాంతాల్లో రహదారులు బురదమయంగా మారాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. రహదారులన్నీ చెరువులను తలపించాయి. ఈసీ, మూసీ వాగుల్లో వరద నీరు ప్రవహిస్తుంది. గండిపేట, హిమాయత్ సాగర్ వరద నీరు చేరడంతో నిండుకుండను తలపిస్తుంది. చెక్‌డ్యాంలు, చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. గడిచిన 24 గంటల్లో కురిసిన భారీ వర్షాలకు నగరశివారులో అత్యధికంగా వర్షపాతం నమోదైంది. ప్రధానంగా శేరిలింగంపల్లిలోని జేపీఎన్ నగర్‌లో 36.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. శంకర్‌పల్లిలో 32.8 మిల్లీమీటర్లు, శేరిలింగపల్లిలోని ఎంఎంటీఎస్ ప్రాంతంలో 31.0 మిల్లీమీటర్లు, చందానగర్‌లో 29.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. షాబాద్ మండలం చందనవెల్లిలో 20.6 మిల్లీమీటర్లు, శంకర్‌పల్లి మండలం పొద్దుటూరులో 23.8 మిల్లీమీటర్లు, మహేశ్వరం మండలం అమీర్‌పేట్‌లో 28.8 మిల్లీమీర్లు, మహేశ్వరంలో 30.3 మిల్లీమీటర్లు, చేవెళ్లలో 18.6 మిల్లీమీటర్లు వర్షం కురిసింది.

స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే విజయం

డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి

వివరాలు 7లో...

యూరియా.. ఏదయా?!

పొద్దంతా నిరీక్షించినా ఒక బస్తా దొరకని పరిస్థితి

రైతులకు యూరియా దొరకడం కష్టంగా మారింది. తెల్లారిందే మొదలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్దకు పరుగులు పెడుతున్నారు. పనులన్నీ మానుకొని కుటుంబ సమేతంగా వచ్చి గంటల తరబడి క్యూలో నిల్చున్నా ఒక్క బస్తా దొరకడం కష్టంగా మారింది. ఇలా వారం రోజుల నుంచి తిరుగుతున్నా ఇప్పటివరకు సరిపడా యూరియా రైతులకు దొరకలేదు. ప్రభుత్వం నిబంధనలు విధిస్తూ రైతుకు ఒక యూరియా బస్తానే ఇస్తుండటంపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లాకు సరిపడా యూరియా అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

- పోలీసు బందోబస్తు మధ్య రైతుకు రెండు బస్తాలే పంపిణీ
- ఆమనగల్లు, కడ్తాల, షాబాద్‌లో బారులు దీరిన రైతులు
- చేవెళ్లలో అందుబాటులో లేని యూరియా
- ఈ సారి తప్పిన అధికారులు అంచనాలు


కందుకూరు : యూరియా కోసం రైతుల బారులు


కడ్తాలలో పీఏసీఎస్ సబ్ సెంటర్ వద్ద యూరియా కోసం క్యూ కట్టిన రైతులు

రంగారెడ్డి అర్బన్/కందుకూరు/ ఆమనగల్లు/కడ్తాల్/మంచాల/ చేవెళ్ల/షాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : కందుకూరు మండల పరిధిలోని పీఏసీఎస్ ఎదుట యూరియా కోసం బారులు తీరారు. గురువారం ఉదయం పీఏసీఎస్‌కు 450 బస్తాల యూరియా రావడంతో విషయం తెలుసుకన్న రైతులు బారులు తీరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు యూరియా కోసం నానా అవస్థలు పడ్డారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి యూరియా కోసం వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సీఐ సీతారాంను ఆదేశించారు. పోలీసుల బందోబస్తుల మధ్య రైతులకు యూరియాను అందించారు. 450 బస్తాల యూరియాను రైతులకు సరఫరా చేశారు. యూరియా అందని మరో 390 మంది రైతులకు మలి విడతలో యూరియా బస్తాలను అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం ముందస్తు టోకెన్‌లు అందించారు. సరిపడా యూరియా అందించడంలో

మిగతా 8వ పేజీలో...

సరిపడా అందించడంలో ప్రభుత్వం విఫలం

- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. గురువారం కందుకూరు పీఏసీఎస్ వద్ద ఆమె మాట్లాడుతూ మహేశ్వరం మండల కేంద్రంలో యూరియా బస్తాలు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కందుకూరు మండల రైతులకు 500 టన్నుల యూరియా బస్తాలు అవసరమని నివేదికలు ఉన్నప్పటికీ నేటి వరకు 125 టన్నుల యూరియా మాత్రమే అందించినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రానికి సరిపడా యూరియాను అందించినట్లు ప్రకటించారని, కాని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వర్‌రావు మాత్రం సరిపడ యూరియా ఇవ్వడంలేదని చెబుతున్నారన్నారు. రైతుల గోడు సీఎం రేవంత్‌రెడ్డికి పట్టడం లేదన్నారు.


ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు

ఆరు గ్యారెంటీల అమలుకు కదంతొక్కిన బీజేపీ

తలకొండపల్లిలో నిరసన ర్యాలీ

తలకొండపల్లి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్ల పెంపు కోసం బీజేపీ నాయకులు కదం తొక్కారు. గురువారం తలకొండపల్లిలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి, భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రమేశ్‌కు అందజేశారు. కార్యక్రమానికి ఎస్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. దివ్యాంగులకు రూ. 6వేలు, ఆసరా పింఛన్ రూ.4వేలు పెంచుతానని హామీ ఇచ్చి మోసగించిందన్నారు. లక్ష ఉద్యోగాలు, కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, మహిళలకు రూ. 2500 అమలు పరచడం లేదన్నారు. తలకొండపల్లిలోని 6,7 సర్వేనెంబర్లలో ఇళ్ల పట్టాలు ఇచ్చిన పేదలకు వెంటనే స్థలాలు చూపాలన్నారు. తిరుమణి రవిగౌడ్, గోరటి నర్సింహ్మా, లక్ష్మణ్, బక్కికుమార్, శానమోని పాండు, పెరుమాళ్ల రాజు, పద్మ అనిల్, నీలకంఠం పాండు,శేఖర్ రెడ్డి, హరికాంత్, సుదర్శన్, కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసాచారి, జహంగీర్, రాఘవేందర్, విజయ్, గణేశ్, మధుసూదన్, జంగయ్య, వెంకటేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


స్థల సేకరణకు మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు

లక్ష్మీదేవిపల్లి కల.. నెరవేరే వేళ!

- రిజర్వాయర్ నిర్మాణానికి ఇద్దరు ఎమ్మెల్యేలు భేటీ
- హాజరైన నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు
- పద్మారంలో రెండు చోట్ల స్థల పరిశీలన
- రిజర్వాయర్ ఎత్తు పెంచేందుకు యోచన

చౌదరిగూడ, కొందుర్గు/పరిగి, 28 (ఆంధ్రజ్యోతి): మళ్లీ కొత్త ఆశలు రేపుతున్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం.. షాద్‌నగర్- పరిగి- చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు దశాబ్దకాలంగా ఇది తీరని కలగా మిగిలింది. ఈ నేపథ్యంలో ఈ రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి పరిగి, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు కలవడంతో స్థానిక రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గురువారం షాద్‌నగర్, పరిగి ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, రామ్మోహన్‌రెడ్డితో సాగునీటి పారుదల రంగానికి చెందిన ఉన్నతాధికారులు పరిగిలో రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి సుదీర్ఘ చర్చలు జరిపారు. అలాగే పరిగి నుంచి నేరుగా చౌదరిగూడ మండల పరిధిలోని పద్మారం గ్రామాన్ని సందర్శించి రిజర్వాయర్ నిర్మాణానికి రెండు స్థలాలను ఎంపిక చేశారు. ప్రస్తుతం ఉన్న రిజర్వాయర్ ఎత్తును పెంచి భవిష్యత్ తరాలకు తాగు, సాగు నీటి కోసం ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిర్మాణం చేపట్టాలని ఇద్దరు ఎమ్మెల్యేలు నిర్ణయం తీసుకున్నారు. దీనికి ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు కూడా ఆమోదం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి సానుకూలంగా ఉన్నట్లు సమాచారం.

2 వేల ఎకరాలు అవసరం

ఈ రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 2వేల ఎకరాల స్థలం అవసరమవుతున్నట్లు అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం 2.8 టీఎంసీలకు మాత్రమే రిజర్వాయర్‌కు అనుమతి ఉంది. దీని వల్ల పలు గ్రామాలకు

మిగతా 8వ పేజీలో...

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

వైద్యులు సెలవులు పెట్టొద్దు.. డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

షాద్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వర్షాల నేపథ్యంలో సంక్రమించే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని వైద్యులు సెలవులు పెట్టొద్దని ఆదేశించారు. ఈ మేరకు గురువారం షాద్‌నగర్ పట్టణంలోని కమ్యూనిటీ ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ తాగు నీరు, ఆహార విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్ విష జ్వరాల బారినపడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. తీవ్ర జ్వరం, అలసట తదితర లక్షణాలుంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వ్యాధి నిర్ధారక పరీక్షలు చేయించుకోవాలన్నారు. సమావేశంలో షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీనివాస్, వైద్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు



చికితకు ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం

శంషాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కెనడాలోని విన్నిపెగ్‌లో జరిగిన ప్రపంచ ఆర్చరీ యూత్ చాంపియన్‌షిప్ అండర్-21 మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించిన చికితకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి.. ఇండియా తరఫున చరిత్ర సృష్టించింది. ఆమె గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సందర్భంగా క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో పాటు పలువురు క్రీడాకారులు ఘన స్వాగతం పలికి అభినందించారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

ఆమనగల్లు/కడ్తాల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆమనగల్లు వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు వ్యవసాయ సహాయ సంచాలకురాలు శోభారాణి తెలిపారు. ఆమనగల్లు ఏడీఏ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ ట్రాక్టర్ పనిముట్లు, బ్యాటరీలు, పవర్ తైవాన్ స్ప్రేయర్లు, పవర్ ట్రిల్లర్లు, కలుపు తీసే యంత్రాలు సబ్సిడీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా ఆధునిక సబ్సిడీ వ్యవసాయ యంత్రాలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. 40 నుంచి 50 శాతం వరకు ఎస్సీ, ఎస్టీ రైతులకు సబ్సిడీ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. కావాల్సిన రైతులు దరఖాస్తులతో పాటు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, పాస్‌ఫొటోలతో మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని శోభారాణి సూచించారు. కడ్తాల్ మండలానికి ఆధునిక వ్యవసాయ యంత్రాలు కేటాయించినట్లు ఏవో కవిత తెలిపారు. సబ్సిడీ వ్యవసాయ యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.


ఏడీఏ శోభారాణి

గూడు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

మేడ్చల్ టౌన్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ పథకం ద్వార ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తామని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్ అన్నారు. మేడ్చల్‌లో ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రకాశ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ దీపికనర్సింహారెడ్డి, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారటీ సభ్యులు జెపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.


మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న నాయకులు

'ఇందిరమ్మ ఇళ్ల'తో పేదల కల సాకారం

● ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పథకంతో నిరుపేదల దశాబ్దాల సొంతింటి కల సాకారమైందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం రామకృష్ణాపూర్, పడకల్ గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే పర్యటించారు. రామకృష్ణాపురానికి చెందిన అండాలమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. పడకల్ పాఠశాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి-సునీత దంపతులు విద్యార్థులకు సమకూర్చిన షూస్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయా సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆకాంక్షలకనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందన్నారు. నిరుపేదలందరికీ దశలవారీగా ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఖానాపూర్‌లో రూ.200 కోట్లతో పాఠశాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పేద విద్యార్థుల విద్యాభ్యున్నతికి ప్రభుత్వానికి కృషికి తోడు పూర్వ విద్యార్థులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటునందించాలన్నారు. లింగరావుపల్లిలో తొలి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతన ర్సింహ, వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ రమేశ్, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మార్కెట్ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య, శ్యామ్‌సుందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, యాదయ్య, రఘురాములు, శ్రీశైలం, శ్రీనివాసాచారి, గ్రామస్థులు పాల్గొన్నారు.


లింగరావుపల్లిలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

షార్ట్‌సర్క్యూట్.. మొబైల్ దుకాణం దగ్ధం

● రూ.15లక్షల ఆస్తి నష్టం


షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఫోన్లు, పరికరాలు

కడ్తాల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కడ్తాల మండల కేంద్రంలో షార్ట్ సర్క్యూట్‌తో మొబైల్ దుకాణం దగ్ధమైంది. రూ.లక్షల్లో నష్టం వాటిల్లింది. దుకాణ నిర్వాహకుడు కాల గణేశ్ తెలిపిన వివరాల మేరకు.. కడ్తాలలో హైదరాబాద్-శ్రీశైలం రహదారి పక్కన గణేశ్ మొబైల్ వరల్డ్‌లో బుధవారం అర్ధరాత్రి షాట్‌సర్క్యూట్ సంభవించింది. దీంతో దుకాణంలో ఉన్న రూ. 15లక్షల విలువ చేసే మొబైల్ పోన్లు, టీవీలు , డిష్ లు, సెటాప్ బాక్స్‌లు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్‌ల విడిబాగాలు ,ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. దుకాణం నుంచి వస్తున్న పొగలను చుట్టు పక్కల వారు చూసి దుకాణ నిర్వాహకుడికి సమాచారం అందించారు. దుకాణం తెరిచి చూడగా అప్పటికే దుకాణంలోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ మేరకు పోలీసులకు పిర్యాదు చేసినట్లు మొబైల్ దుకాణ నిర్వాహకుడు గణేశ్ తెలిపారు.

రక్తమైసమ్మ విగ్రహం ధ్వంసం


ధ్వంసమైన రక్తమైసమ్మ విగ్రహం


విచారణ జరుపుతున్న పోలీసులు

పెద్దేముల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని తింసన్‌పల్లిలో రక్తమైసమ్మ దేవత విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయమై గ్రామస్థులు పోలీసులకు పిర్యాదు చేశారు. ఎస్సై వేణుకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్థులతో మాట్లాడారు. బండరాళ్ల పాతి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పశువులు తాకితే బండలు పడిపోయాయా? లేక ఎవరైనా పడేశారా? అనేది తేలాల్సి ఉంది. ఇదే విషయమై విచారణ చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

వాహనం ఢీకొని 70 గొర్రెలు మృతి


గొర్రెల కళేబరాలు

బొంరాస్‌పేట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని 70 గొర్రెలు మృతిచెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. నాందర్‌పూర్ గ్రామానికి చెందిన గొర్రెల యజమానులు గిరిని మల్కప్ప, ఎల్లప్ప తెలిపిన వివరాల మేరకు.. బుధవారం తెల్లవారుజామున మందను తీసుకెళ్తున్న క్రమంలో గొర్రెలు రోడ్డు దాటుతుండగా తుంకిమెట్ల శివారులో 163వ జాతీయ రహదారి హైదరాబాద్-బీజాపూర్ హైవేపై గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో 70గొర్రెలు మృతిచెందినట్లు వాపోయారు. మృతి చెందిన గొర్రెల విలువ రూ.10లక్షలు ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఘటనా స్థలాన్ని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ సందర్శించి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. ప్రభుత్వపరంగా సహాయం అందేలా కృషిచేస్తామని తెలిపారు.

మహాసభను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్

మోమిన్‌పేట్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 9న హైదరాబాద్‌లో జరిగే వృద్ధులు, వితంతవులు, దివ్యాంగుల మహాగర్జన సభను జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం ఎన్కతలలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్ ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబరు 9 వరకు పింఛన్‌లు పెంచాలని ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అల్టిమేటం ఇచ్చారని తెలిపారు. ఆలోపే పింఛన్ల పెంపుదల చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మురారి, బందెప్ప, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : మల్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు. గురువారం వివిధ శాఖల అధికారులతో ఇబ్రహీంపట్నం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. వర్షాలకు రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపల్, మండల అధికారులు పారిశుధ్యం విషయంలో సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఇళ్లు కూలితే ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సిఫారసు చేయాలన్నారు. పంట నష్టం వాటిల్లితే ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు 24గంటలపాటు అందుబాటులో ఉండాలని, పైప్‌లైన్లు లీకేజీలు లేకుండా చూడాలన్నారు. ఆర్డీవో కె.అనంతరెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ సుదర్శన్‌రెడ్డి, డిప్యూటీ ఈఈలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్, ఏసీపీ కేపీవీ రాజు, ఏడీఏ ఎం.సుజాత, ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్లు అనితారెడ్డి, అయ్యప్ప, ప్రసాద్‌రావు, సుదర్శన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, తుర్కయంజాల్, పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కమిషనర్లు సత్యనారాయణరెడ్డి, బాలకృష్ణ, అమరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎంపీడీవోలు వెంకటమ్మ, రాధారాణి, బాలశంకర్, శ్రీవాణి, ట్రాన్స్‌కో ఏడీఈ సీతారాములు, ఏఈలు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

జిల్లా ఆస్పత్రి మరమ్మతులకు ఆదేశం



ఆస్పత్రిని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్

తాండూరు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి):తాండూరులోని జిల్లా ప్రభుత్వాస్పత్రి పైకప్పు ఉరుస్తూ వార్డుల్లోకి నీరు చేరుతోంది. దీంతో గురువారం సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ ఆస్పత్రిని సందర్శించి లీకేజీలను చూశారు. ఈ సమస్యపై ఈ నెల 19న ఆంధ్రజ్యోతిలో 'జిల్లా ఆస్పత్రికి సుస్తీ' శీర్షికన ప్రచురితమైన కథనానికి సబ్‌కలెక్టర్ స్పందించారు. ఆపరేషన్ థియేటర్, ఓపీ విభాగాల్లో లీకేజీలను తిలకించారు. మరమ్మతులకు వెంటనే పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో ప్లానింగ్ సిద్ధం చేయాలని ఎంపీడీవో విశ్వప్రసాద్, ఏఈ నందినిలను ఆదేశించారు.

ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో పేలిన కుక్కర్

● కిచెన్ సిబ్బంది, ముగ్గురు విద్యార్థినులకు గాయాలు

తాండూరు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): తాండూరులోని నర్సింగ్ కళాశాల వంట గదిలో పప్పు కుక్కర్ పొయ్యిపైనుంచి పడి పేలింది. దీంతో వంట గది సిబ్బంది ఒకరు, ముగ్గురు విద్యార్థినులకు గాయాలయ్యాయి. విద్యార్థినులు వంట గదిలోకి భోజనానికి వెళ్లినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. వారు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందారు.

పెంట కుప్పలు తొలగించాలని డీపీవోకు వినతి


వినతి పత్రం ఇస్తున్న శ్రీనివాస్

బషీరాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): పెంట కుప్పల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని మండలంలోని అల్లాపూర్ వాసి శ్రీనివాస్ వికారాబాద్ డీపీవో జయసుధకు గురువారం విన్నవించారు. గ్రామ ఎస్సీ కాలనీలో రోడ్లపైకి వచ్చిన పెంట కుప్పలతో రోగాలు ప్రబలతున్నాయని, ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా ఫలితంలేకుండా పోయిందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. అంతకు ముందు కలెక్టరేట్‌లోని సెక్షన్‌లో వినతిపత్రమిచ్చినట్లు తెలిపారు.

ఘనంగా రిషి పంచమి వేడుకలు

ఘట్‌కేసర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి):పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో గల గాయత్రీ ఆలయంలో గురువారం రిషి పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాయత్రీ ఆలయంలో ఏడుగురు బ్రాహ్మణ దంపతులకు పాదపూజ నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి-శైలజ దంపతులు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూజారి కౌశిక్, శ్రీమాత సేవా ట్రస్టు సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నానో యూరియాపై అవగాహన కల్పిస్తున్న ఏవో సురేష్‌రెడ్డి

నానో యూరియాతో అధిక లాభాలు

కొందుర్గు/ చౌదరిగూడ ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రైతులు పంటల సాగులో నానో యూరియాను వాడి లాభాలు పొందొచ్చని ఏవో సురేష్ రెడ్డి అన్నారు. గురువారం కొందుర్గు రైతు వేదికలో నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నానో యూరియా అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉందన్నారు. నానో యారియా వాడకంతో సాధారణ యూరియా కంటే సమర్థంగా వినియోగమై దిగుబడి పెరుగుతుందని రైతులకు సూచించారు. నానో యూరియా ఒక ఎకరాని 500ఎంఎల్ సరిపోతుందని తెలిపారు. నానో యూరియా వాడి పర్యావరణ కాలుష్య నియంత్రణకు పాటుపడాలని సూచించారు. అలాగే జిల్లేడ్ చౌదరిగూడ, కొందుర్గు మండలాల్లో రైతులకు యూరియాను పంపిణీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న యెన్నం శ్రీధర్‌రెడ్డి

బీజేపీలో చేరినోళ్లు కాంగ్రెస్ వారు కాదు

» సీనియర్ నాయకుడు యెన్నం శ్రీధర్‌రెడ్డి వెల్లడి

కేశంపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సమక్షంలో ఈ నెల 26న బీజేపీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి అన్నారు. కేశంపేటలోని తన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. కేశంపేట నుంచి 50మంది కాంగ్రెస్‌ను వీడి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి రాజ్‌భూపాల్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీ సమక్షంలో బీజేపీలో చేరినట్టు వారు ప్రకటించుకోవడాన్ని తాము ఖండిస్తున్నామని తెలిపారు. వారికి కాంగ్రెస్ సభ్యత్వం ఉంటే రుజువు చేయాలని డిమాండ్ చేశారు. కేశంపేటకు చెందిన ఓ వ్యక్తి బీజేపీలో చేరి ప్రచారం చేసుకున్నారన్నారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరినట్టు చెప్పుకుంటున్న సదరు వ్యక్తి కాంగ్రెస్ సభ్యత్వం చూపాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేక కొందరు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లుతున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు బీస కరుణాకర్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, పర్వతాలు, సురేందర్‌రెడ్డి, గణేస్, శంకర్, సత్తయ్య, హరీష్‌రెడ్డి, నాగేష్ పాల్గొన్నారు.

స్వాతి హత్యపై విచారణ కమిటీ వేయాలి



స్వాతి కుటుంబీకులతో మాట్లాడుతున్న ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు

వికారాబాద్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): కులాంతర వివాహం చేసుకున్న స్వాతి హత్యపై విచారణ కమిటీ వేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ, కార్యదర్శి గీత డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కామారెడ్డిగూడలో స్వాతి కుటుంబ సభ్యులను వారు కలిసి పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. స్వాతి హత్య వెనుక భర్త మహేందర్‌రెడ్డి కుటుంబీకుల కుట్ర ఉందని, ఇది పరువు హత్యగా భావిస్తున్నామని తెలిపారు. స్వాతి సోదరి, సోదరుడికి కూడా ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేక విచారణ కమిటీ వేసి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతి, ప్రేమలత, ప్రభావతి, అంజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గంజాయి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల రిమాండ్

మూడుచింతలపల్లి, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): గుట్టుగా గంజాయి విక్రయిస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన శామీర్‌పేట్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన కార రాహుల్, మడకం రాజు బతుకుదెరువు కోసం వచ్చి కొంపల్లి ప్రాంతంలో సెంట్రింగ్ పనిచేసుకుంటున్నారు. ప్రవృత్తిగా ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి రెండు కిలోల గంజాయి తెచ్చి కొంపల్లి, దేవరయంజాల్, తూంకుంట ప్రాంతాల్లో ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నారు. దొంగలమైసమ్మ పరిసరాల్లో విక్రయిస్తుండగా శామీర్‌పేట్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని గంజాయి అమ్మిన ఇద్దరిని, కొన్న కోల్‌కతాకు చెందిన సృష్టిచౌదరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



కలెక్టరేట్ వద్ద పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

సీపీఎస్‌ను రద్దు చేసే వరకు ఉద్యమం

» సెప్టెంబరు 1న హైదరాబాద్‌లో ఆత్మగౌరవ సభ

రంగారెడ్డి అర్బన్/యాచారం, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఈ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు లింగమల్ల దర్శన్‌గౌడ్ అన్నారు. సీపీఎస్ రద్దు డిమాండ్‌తో వచ్చే నెల 1న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆత్మగౌరవ సభ నిర్వహిస్తామని చెప్పారు. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద సభ వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ ఉంటేనే తాము ఆత్మగౌరవంతో జీవిస్తామన్నారు. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సునీల్, తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ శోభన్‌బాబు, జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు రాఘవేందర్‌రావు, సుధాకర్, ఖదీర్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఆలయానికి తరలుతున్న మహిళలు

ఘనంగా మద్దెలమ్మ బోనాలు

కడ్తాల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రావిచెడ్‌లో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మద్దెలమ్మ మాత బోనాలు జరుపుకున్నారు. బోనాల నేపథ్యంలో మద్దెలమ్మ ఆలయాన్ని తోరణాలు, పుష్పాలతో అలంకరించారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై ఆందోళన వద్దు

● దౌల్తాబాద్ వైద్యాధికారి అమూల్య ప్రియదర్శిని

దౌల్తాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధిపై ఆందోళన వద్దని దౌల్తాబాద్ ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి అమూల్య ప్రియదర్శిని అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గురువారం మండల కేంద్రంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 205 మందికి పరీక్షలు నిర్వహించగా 14 మందికి క్షయవ్యాధి లక్షణాలున్నట్లు నిర్ధారణ అయిందన్నారు. ఎక్స్‌రే పరీక్షల కోసం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంతోష్, రఫీ, రాహత్, శ్రీధర్, ఏఎన్ఎంలు అనిత, అనురాధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి అమూల్య ప్రియదర్శిని

108 సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి



అంబులెన్స్‌ను తనిఖీ చేస్తున్న అధికారి రాజబాబు

కందుకూరు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): 108 సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చేయుద్దని 108 అంబులెన్స్ పర్యవేక్షణ జిల్లా అధికారి రాజబాబు సూచించారు. గురువారం కందుకూరులో ఆంబులెన్స్‌ను తనిఖీ చేశారు. వాహన రికార్డులు, ఆక్సిజన్ పరికారాలను పరిశీలించారు. సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఆపదలో ఉన్నట్లు ఫోన్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఎంటీ సురేందర్, పైలట్ షఫీ ఉన్నారు.

చిలుకూరు చెరువును పరిశీలించిన అదనపు కలెక్టర్



చిలుకూరు పెద్ద చెరువు వరదను పరిశీలిస్తున్న అదనపు కలక్టర్ శ్రీనివాస్

మొయినాబాద్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధి చిలుకూరును అదనపు కలెక్టర్ శ్రీనివాస్ గురువారం సందర్శించి పెద్ద చెరువు వరదను పరిశీలించారు. చిలుకూరు పెద్దచెరువు నిండి హిమాయత్‌నగర్-తంగడ్‌పల్లి రోడ్డుపైనుంచి వరద పారింది. దీంతో అదనపు కలెక్టర్ పరిశీలించారు. నీట మునిగిన పొలాలను పరిశీలించారు. చెరువు అలుగు, తూము పూడుకొని నీరు రోడ్డుపై నుంచి పారుతుంది. వరద గండిపేట చెరువులోకి వెళ్లేలా తాత్కాలికంగా కాలువ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ తెలిపారు. శాశ్వతంగా కల్వర్టు, రోడ్డు, కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి అధికారులకు పంపాలని అదనపు కలెక్టర్ సూచించారు. వర్షాలు, వరదలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మూడు బృందాలతో పర్యవేక్షిస్తున్నట్టు కమిషనర్ అదనపు కలక్టర్‌కు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ గౌతమ్‌కుమార్, నీటిపారుదల, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

చేవెళ్ల: కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. వార్డుల్లో శానిటేషన్ పనులు చేయాలని చెప్పారు. ప్రతీ 100 మీటర్లకు ఒక పూలమొక్క నాటి పెంచాలని ఆదేశించారు. వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలన్నారు. సమావేశంలో మున్సిపాల్ కమిషనర్ వెంకటేశం, అధికారులు ఉన్నారు.



క్యారం బోర్డు ఆడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

ఉద్యోగులకు క్రీడా పోటీలు

మేడ్చల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో ఉద్యోగులకు వాలీబాల్, రన్నింగ్, చెస్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్,మ్యూజికల్ ఛైర్, క్యారం బోర్డు క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా ఆధ్వర్యంలో జిల్లా యూత్ అడ్వాన్స్‌మెంట్ స్పోర్ట్స్ అథారిటీ పోటీలను నిర్వహించింది. ఈ సందర్భంగా రాధికాగుప్తా మాట్లాడారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడా స్ఫూర్తిని ఉద్యోగులూ పాటిస్తే మెరుగైన సేవలు అందించగలరన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రవతి, స్పోర్ట్స్ అధికారి జి.వి.గోపాలరావు, ఏవో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 1నుంచి జోనల్ స్థాయి క్రీడలు

శామీర్‌పేట. ఆగస్టు(ఆంధ్రజ్యోతి): శామీర్‌పేట జోనల్‌స్థాయి క్రీడా పోటీలను సెప్టెంబరు 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహిస్తామని జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. గురువారం శామీర్‌పేటలో వివరాలు వెల్లడించారు. పోటీలను జగ్గంగూడలోని జీనియస్ గ్రామర్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల క్రీడాకారులు పాల్గొనాలన్నారు. అండర్-14, అండర్-17 చెందిన క్రీడాకారులు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. క్రీడాకారులు ఈ నెల 30న మధ్యాహ్నం 12గంటల లోపు తూంకుంట జెడ్పీ పాఠశాలలో సర్టిఫికెట్లు అందజేయాలని సూచించారు.

ఎరువుల కొరత తీర్చకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం

» మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

వికారాబాద్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎరువుల కొరత తీర్చకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్‌లోని శివారెడ్డిపేట ప్యాక్స్ వద్ద ఉదయం నుంచి వానలో బారులుతీరిన రైతులను పరామర్శించి మాట్లాడారు. యూరియా కోసం వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. రైతులతో పాటు లైన్‌లో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమొస్తే ఎరువులకోసం ఇలా బారులు తీరాల్సి వస్తుందని తాము అనుకోలేదని, ఈ పరిస్థితి వస్తుందని కేసీఆర్ ముందే చెప్పారని రైతులు ఆనంద్‌తో చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ.. కేంద్రం నుంచి రావాల్సిన ఎరువులవాటా అందకే యూరియా కొరత ఏర్పడిందని అంటున్నారని, మరోవైపు సీఎం రాష్ట్రంలో యూరియా కొరతే లేదని చెబుతున్నారని.. మరి ఏది నిజం? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎప్పుడైనా ఈ పరిస్థితి వచ్చిందా? అని అన్నారు. రైతులు యూరియా కోసం వెళ్తే లాఠీచార్జీ చేయడం అమానుషమని, జనహిత యాత్రల పేరిట రాత్రుళ్ల పాదయాత్రలు చేయడం కాదని.. మీకు చేతనైతే ఇలాంటి ప్రదేశాల్లోకొచ్చి రైతుల సమస్యలు తెలుసుకోవాలన్నారు. పంటలకు సకాలంలో ఎరువులు అందక రైతులు నష్టపోతారన్నారు. యూరియా కొరత ఇలాగే కొనసాగితే కలెక్టట్లు, అవసరమైతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గోపాల్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుభాన్‌రెడ్డి, కిషోర్, మల్లికార్జున్‌గౌడ్ పాల్గొన్నారు.

సొంతిల్లు లేని పేదలకు వంద గజాల స్థలమివ్వాలి



మాట్లాడుతున్న కృష్ణయ్య

మేడ్చల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సొంత ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం వెంటనే వంద గజాల స్థలం కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేవారు. కాచివానిసింగారంలో గతంలో పట్టాలు ఇచ్చి స్థలం కేటాయించని లబ్ధిదారులు గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. గతంలో పట్టాలు ఇచ్చిన వేలాది పేదలు ఈ రోజు కూడా ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో జీవిస్తున్నారన్నారు. కాచివానిసింగారంలో 2002లో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు ఇప్పటి వరకు పొజిషన్ చూపలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలకు ఇళ్లు కట్టుకునే స్థలాన్ని కేటాయించాలన్నారు. ధర్నాలో బాకి రవి, నవీన్, సోమయ్య, ఉప్పలయ్య, వెంకన్న, అయ్యన్న, ముర్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ డాక్యుమెంట్లతో ప్లాట్లు విక్రయిస్తున్న... ముఠా అరెస్టు



పోలీసుల అదుపులో నిందితులు

కీసర రూరల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): నకిలీ డాక్యుమెంట్లతో ప్లాట్లను విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కీసర, భువనగిరి ఎస్వోటీ పోలీసులు సంయుక్త ఆపరేషన్లో వారిని పట్టుకుని రిమాండుకు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగారం మున్సిపాలిటీ రాంపల్లికి చెందిన బీగుడెం అరవింద్, సపంగి సురేష్, ఈగ హరిప్రసాద్ ముఠాగా ఏర్పడి ఖాళీ ప్లాట్లకు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విక్రయించేందుకు పథకం పన్నారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలోని లక్ష్మీనగర్‌లోని ఖాళీ ప్లాట్లను గుర్తించి రికార్డుల్లో ఫస్ట్ డాక్యుమెంట్ ఉన్న వాటిని ఎంపిక చేసుకున్నారు. ప్లాట్ యజమాని, అతడి భార్య బతికుండగానే వారు మృతిచెందినట్లు కోట్ల నాగేంద్రప్రసాద్, ఎండీ హుస్సేన్, సోమ్‌నాథ్, అహ్మద్‌ల సహకారంతో నకిలీ డెత్ సర్టిఫికెట్లు సృష్టించారు. ప్లాట్ యజమాని వారసురాలిగా వనజను నియమించుకుని, లీగల్‌హైర్ సర్టిఫికెట్‌తో ప్లాట్‌ను విక్రయించారు. ఈ విషయం తెలిసి యజమాని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో నకిలీల బాగోతం బయటపడింది. ఇలా దొంగతనంగా ఐదు ప్లాట్లను విక్రయించాలని పథకం వేశారు. పోలీసులు అరవింద్, సురేష్, హరిప్రసాద్, సోమ్‌నాథ్, నాగేంద్రప్రసాద్, హుస్సేన్, శేఖర్, వీరమాచినేని వనజలను అరెస్టు చేశారు. అమరేందర్, అహ్మద్, సునీల్‌కుమార్, మరో ఆరుగురు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి పోలీసులు కలర్ ప్రింటర్లు, స్కానర్లు, నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపులు, పెన్‌డ్రైవ్ ఇతర స్టేషనరీ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఇప్పటికే కీసర పోలీసుస్టేషన్‌లో 11 కేసులున్నట్లు గుర్తించారు. ఇప్పటికే మూడు ప్లాట్లను విక్రయించారని, ఒరిజినల్ ఓనర్లపైనే కోర్టుల్లో కేసు వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



విలేకరులతోమాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే విజయం

» డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయమని డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి 90 శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. గురువారం ఆమనగల్లు మార్కెట్ యార్డ్‌లో వారు మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. అభివృద్ధిని జీర్ణించుకోలేక విపక్షాలు, స్వార్థశక్తులు కుట్ర రాజకీయాలు సాగిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకుల కుట్రలు ప్రజలు తిప్పి కొట్టక తప్పదన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని వారు ఆరోపించారు. మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లి స్కూళ్లో టీచర్లను నియమించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

చౌదరిగూడ, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): మండల పరిధి తుమ్మలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్ల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, టీచర్లను నియమించాలని గ్రామస్థులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం ఆయన్ను తుమ్మలపల్లి లాల్‌పహాడ్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో వందమంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే బోధిస్తున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. టీచరర్ల కొరతతో గ్రామస్థులే వాలంటీర్లను నియమించుకుని ఐదేళ్లుగా విద్యాబోధన చేయిస్తున్నామని తెలిపారు.

'భగీరథ' నీరు వృథా!

శామీర్‌పేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): పెద్దమ్మ కాలనీలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నీరు వృథాగాపోతోంది. అధికారులు పట్టించుకోవడంలేదు. భగీరథ అధికారులు పైప్‌లైన్‌కు రిపేర్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.



నీరు చిమ్ముతున్న పైప్‌లైన్

సీఎం హామీని నిలబెట్టుకోవాలి

బర్కత్‌పుర, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కొంగకుర్తి-ఎ గ్రామంలోని 200మంది రైతులకు ఎన్నికల ప్రచార సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రైతులు వెంకటేష్‌గౌడ్, శేషగిరిరావు, కృష్ణారెడ్డి, జంగయ్య, బలరామ్, పి.ఎల్లయ్య, పి.శ్రీధర్, గోపాల్, నారాయణలు మాట్లాడారు. 200 మంది రైతులకు సంబంధించిన 600 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చారని, దీంతో రైతులు నష్టపోతున్నారని వాపోయారు. పోర్టల్‌లో భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ఓఆర్‌సీలను, నకిలీ పట్టాపాస్ పుస్తకాలను కూడా రద్దు చేయాలని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 200 మంది రైతులం వ్యవసాయం చేసుకోలేక అవస్థలు పడుతున్నామని, సాగు భూములను ఆక్రమించి ప్లాట్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ప్రచారంలో భాగంగా ఇక్కడికొచ్చిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమొస్తే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆయనే సీఎంగా ఉన్నారని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. కబ్జాలపై ప్రభుత్వం విచారణ జరిపించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో తాము సీఎంను కలుస్తామని తెలిపారు.

కొలువుదీరిన ఏకదంతుడు


కడ్తాల్ : పూజలు నిర్వహిస్తున్న నాయకులు


శంకర్‌పల్లి : మట్టి వినాయకుడిని అందజేస్తున్న నిఖిల కన్‌స్ట్రక్షన్స్ ఎండీ శ్రీనివాసరావు


కొత్తూర్ : శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడు

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లాలో వినాయకుడి విగ్రహాలను పెద్దసంఖ్యలో ప్రతిష్ఠించారు. ఊరూవాడా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉత్సవకమిటీలు, యువజన సంఘాలు మండపాలను సుందరంగా అలంకరించారు. భక్తులు వినాయకుడికి ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్లను తయారు చేసి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పూజలు నిర్వహించారు.


షాద్‌నగర్ అర్బన్ : వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణగిరి వినాయక మండపంలో వినాయకుడు, పద్మనాభస్వామి, అష్టలక్ష్మి, అష్ట గణపతి విగ్రహాలు


ఆదిభట్ల : కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి సేవలో సభ్యులు


చౌదరిగూడ : శివాజీ నగర్‌లో కొలువుదీరిన గణనాథుడు


మొయినాబాద్ రూరల్ : హిమాయత్ నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద భక్తులు


మొయినాబాద్ : కేతిరెడ్డిపల్లిలో దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు


శంషాబాద్ : ఆర్బీ నగర్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడు


యాచారం : మొండిగౌరెల్లిలో పూజలు చేసిన ఏసీపీ కేపీవీ రాజు, సీఐ నందీశ్వర్‌రెడ్డి తదితరులు

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి


షాద్‌నగర్ : బొబ్బిలి చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న డీసీపీ రాజేశ్

షాద్‌నగర్/కేశంపేట/చౌదరిగూడ/కొందుర్గు/మహేశ్వరం/ఆమనగల్లు/ కేశంపేట, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని శంషాబాద్ డీసీపీ రాజేశ్వర్ అన్నారు. గురువారం ఆయన షాద్‌నగర్ పట్టణ సమీపంలోని మూడు చెరువులను పరిశీలించారు. షాద్‌నగర్ పరిసర ప్రాంతాల్లో వివిధ ప్రాంతాలవారిగా గుర్తించిన చెరువులలోనే నిమజ్జనం చేయాలని సూచించారు. భారీ వర్షాల వల్ల చెరువుల్లో సమృద్ధిగా నీరు చేరిందన్నారు. ఎలాంటి హడావుడి లేకుండా నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకునేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకారం అందించాలని, క్రేన్‌ల సహాయంతోనే నిమజ్జనం చేయాలని తెలిపారు. ఏసీపీ లక్ష్మినారాయణ, సీఐ విజయకుమార్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు. వినాయక ఉత్సవాలలో డీజేల ఏర్పాటు అనుమతి లేదని కేశంపేట సీఐ నరహరి తెలిపారు. కేశంపేట పోలీస్‌స్టేషన్‌లో బుధవారం డీజే యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్‌ఐ రాజ్‌కుమార్ పాల్గొన్నారు. డీజేలకు అనుమతి లేదని షాద్‌నగర్ రూరల్ సీఐ నర్సయ్య అన్నారు. బుధవారం ఉమ్మడి కొందుర్గు మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో డీజేల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎస్సైలు రవీందర్ నాయక్, విజయ్, వెంకటేష్, డీజే నిర్వాహకులున్నారు. నిమజ్జనాల సమయంలో ప్రజలు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. కేసీ తండా చెరువును వివిధ శాఖల అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. శ్రీశైలం, డిండీ తదితర ప్రాంతాలకు వినాయకులను తరలించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల అభివృద్ధి అధికారి శైలజ, ఎంపీవో రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డీజేలకు అనుమతి లేదని సీఐ జానకి రామ్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు పోలీసు స్టేషన్‌లో గురువారం ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల పరిధిలోని డీజేల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎస్సైలు వెంకటేశ్, సీతారామ్‌రెడ్డి, శ్రీకాంత్, శేఖర్ తదితరులున్నారు. గ్రామాలలో ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా వినాయక నిమజ్జనాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కేశంపేట ఇన్‌చార్జీ ఎంపీడీవో కిష్టయ్య సూచించారు. గురువారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆజంఅలీ, సూపరింటెండెంట్ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఏపీవో అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి కల.. నెరవేరే వేళ!

(ఐదో పేజీ తరువాయి)

ముంపు వాటిల్లే ప్రమాదం ఉన్నందున దాన్ని 5 టీఎంసీలకు పెంచాలని ఇద్దరు ఎమ్మెల్యేలు నిర్ణయించారు. దీనివల్ల రెండు నియోజకవర్గాల్లో ముంపు వాటిల్లే అవకాశం ఉండకపోగా, తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుందన్న అభిప్రాయానికి వచ్చారు. స్థలసేకరణ విషయంలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఒక తాటిపైకి రావడంవల్ల రిజర్వాయర్ నిర్మాణం జరిగి తీరుతుందనే భావనలో ఉన్నారు.

కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి తీరుతాం

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి తీరుతామని పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంయుక్తంగా స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ జిల్లా పరిగిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్లాన్ పరిశీలించి, అధికారులతో చర్చించారు. అనంతరం సాగునీటి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంతానికి తాగు, సాగునీరు అందించడమే లక్ష్యమని తెలిపారు. రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రానికే గుండె కాయలాంటిదని, గత సీఎం కేసీఆర్ ఇక్కడి ఆదాయాన్ని ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ఖర్చు పెట్టారని ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశాడని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డిని తుంగలో తొక్కి, చేవెళ్ల-ప్రాణహితను కాళేశ్వరం పేరిట దారి మళ్లించారని విమర్శించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.20వేల కోట్లు నిధులు కేటాయించేందుకు సీఎం ఆలోచిస్తున్నారని, మొదటి దశగా రూ.1,470 కోట్ల నిధులు మంజూరికి ఆర్థిక శాఖ క్లియరెన్స్ కూడా ఇచ్చిందని తెలిపారు. గోదావరి, పాలమూరు ఎత్తిపోతల, కర్ణాటకలోని అప్పర్ కృష్ణల ద్వారా జిల్లాకు సాగునీటి ప్రాజెక్టు తీసుకరాబోతున్నాయని, ఈ మూడు దారుల గుండా వచ్చే నీటిని జిల్లాలో అనుసంధానం చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పట్ల కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఇప్పుడు కొత్తగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు డీపీఆర్‌ను సిద్ధం చేసిందని చెప్పారు. కేపీ లక్ష్మీదేవిపల్లి దగ్గర 2.8 టీఎంసీల రిజర్వాయర్ నిర్మాణానికి ఇప్పటికే నిర్ణయం కాగా, దాన్ని 5 టీఎంసీలకు పెంచే విధంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై మరోసారి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. 2.8 టీఎంసీల నుంచి ఐదు టీఎంసీల కెపాసిటీకి పెంచేందుకు ప్రతిపాదనలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం పరిగి నుంచి నేరుగా రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండల పరిధిలోని పద్మారం గ్రామాన్ని సందర్శించి రిజర్వాయర్ నిర్మాణానికి రెండు స్థలాలను ఎంపిక చేశారు. అలాగే ఈ రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 2వేల ఎకరాల స్థలం అవసరమవుతున్నట్లు అధికారులు అంచనా వేశారు. సమావేశంలో పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీనివాస్‌రెడ్డి, డీసీఈ పుష్కర్, ఎస్ఈ సీతారామ్, ఈఈ రేణుక తదితరులున్నారు.

ఓటరు జాబితా ముసాయిదా ప్రదర్శన


కందుకూరు : ఓటరు లిస్టు, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో సరిత

కందుకూరు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటరు లిస్టులు, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు ఎంపీడీవో సరిత తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంతో పాటు గ్రామ పంచాయతీల వద్ద ఓటరు లిస్టులు, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేశారు. మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఉండగా.. 51వేల 706 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 312 వార్డులు, 312 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఎంపీవో గీత, కార్యదర్శులు పాల్గొన్నారు.

చౌదరిగూడ/కొందుర్గు : ఓటర్ల తుది జాబితాలో తప్పులు, అభ్యంతరాలుంటే తెలపాలని ఎంపీడీవోలు ప్రవీణ్‌కుమార్, లక్ష్మీ అనురాధలు అన్నారు. గురువారం జిల్లేడ్ చౌదరిగూడ, కొందుర్గు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా డ్రాఫ్ట్‌ను విడుదల చేశారు. ఈనెల 30లోపు బీఎల్‌వోల ద్వారాగానీ, మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించి గానీ సరిచేసుకోవాలన్నారు.

యాచారం : మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్టు డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను గురువారం విడుదల చేసినట్లు ఎంపీడీవో రాధారాణి తెలిపారు. సెప్టెంబరు 2న ఫైనల్ లిస్టు జారీ చేస్తామని చెప్పారు. ఎంపీవో శ్రీలత, కార్యాలయ పర్యవేక్షణాధికారి శైలజ ఉన్నారు.

కేశంపేట : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితా ముసాయిదాను ప్రదర్శించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య, సూపరింటెండెంట్ రవిచంద్రకుమార్‌రెడ్డి, జీపీ కార్యాలయాల్లో కార్యదర్శులు ఓటరు జాబితాను విడుదల చేశారు. 30న రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో తెలిపారు. ఏపీవో అజీజ్, సిబ్బంది పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : మండలంలోని 24 గ్రామపంచాయతీల ఓటర్ల జాబితా ముసాయిదా, పోలింగ్ స్టేషన్ల జాబితాను గ్రామస్తుల పరిశీలనకై ఉంచినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో గోపాలకృష్ణ తెలిపారు. గ్రామ పంచాయతీలలోని నోటీస్ బోర్డులతో పాటుగా మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్లు, పోలింగ్ స్టేషన్ల జాబితాను ఉంచినట్లు గురువారం ప్రకటనలో తెలిపారు.

చేవెళ్ల : ఓటరు జాబితా ముసాయిదాను మండల పరిషత్ అధికారులు ప్రకటించారు. గురువారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హిమబిందు, ఎంపీవో విఠలేశ్వర్‌ల ఆధ్వర్యంలో జాబితాను ప్రదర్శించారు. మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలకు గాను.. 218 వార్డులున్నాయని తెలిపారు. మొత్తం 218 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటర్లు 35,437 మంది ఉన్నట్లు జాబితాను అధికారికంగా ప్రకటించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలుంటే 30వ తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయంలో తెలపాలన్నారు. కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

షాబాద్ : పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో జీపీల్లో వార్డుల వారిగా సిద్ధం చేసిన జాబితాను షాబాద్ మండలంలోని 41 గ్రామ పంచాయితీలు ఉండగా పంచాయితీ కార్యదర్శులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, ఈవోపీఆర్డీ శారద, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూరియా.. ఏదయా?!

(ఐదో పేజీ తరువాయి)


కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

రాష్ట్రప్రభుత్వం విఫలమైందని రైతులు, కొద్దిసేపు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. వెంటనే ఎమ్మెల్యే సబితారెడ్డి కల్పించుకొని రైతులు శాంతిపజేశారు. కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్‌చేసి యూరియా ఇబ్బందులు తెలియజేశారు. ఈరోజు ఒకటి, శుక్రవారం మరో లారీ బస్తాలు కందుకూరుకు వచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఆమనగల్లు, కడ్తాల మండల కేంద్రాలలో యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఉదయమే రైతు ఆగ్రో సేవా కేంద్రాల వద్ద రైతులు పెద్దసంఖ్యలో క్యూ కట్టారు. సీఐలు జానకిరామ్ రెడ్డి, గంగాధర్‌ల ఆధ్వర్యంలో ఎస్‌ఐలు వెంకటేష్, వరప్రసాద్, చంద్రశేఖర్, సీతారామ్ రెడ్డిలు కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. గురువారం కడ్తాల మండలానికి 40 మెట్రిక్ టన్నులు, ఆమనగల్లు మండలానికి 20మెట్రిక్ టన్నులు, తలకొండపల్లికి 20మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించారు. రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా సరఫరా చేశారు. మంచాల మండలంలో 23 గ్రామపంచాయతీలకు గాను వ్యవసాయ పరపతి సహకార సంఘంలో యూరియా అమ్మకాలు అధికారికంగా జరుగుతున్నాయి. దీంతో గురువారం ఉదయమే పీఏసీఎస్ కార్యాలయం ఎదుట వివిధ గ్రామాలకు చెందిన రైతులు బారులు తీరారు. ముందురోజు 444 యూరియా బస్తాలు రాగా మధ్యాహ్నం వరకే ఖాళీ అయిపోయాయి. దీంతో వ్యవసాయ అధికారులు టోకెన్లు ఇచ్చి అన్నదాతలను పంపించారు. చేవెళ్ల మండలంలో మూడు రోజులుగా సొసైటీ కార్యాలయాల్లో యూరియా లేదు. దీంతో సొసైటీ కార్యాలయాలకు రైతులు వచ్చి వెళ్తున్నారు. ఇదే విషయమై మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్‌ను వివరణ కోరగా శుక్రవారం మధ్యాహ్నం వరకు 20 టన్నుల యూరియా వస్తుందని స్పష్టం చేశారు. షాబాద్ మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైతాబాద్‌లో 225 బస్తాలు, సర్దార్‌నగర్‌లో 225 బస్తాల యూరియా వచ్చింది. ఈ నెల 25న షాబాద్‌లోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద 450 బస్తాల యూరియాను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. నందిగామ మండల పరిధిలోని మేకగూడ పీఏసీఎస్ ఎదుట వేకువజాము నుంచి పొద్దాంతా క్యూలో నిలబడినా యూరియా లభించలేదని రైతులు ఆరోపించారు. కొందుర్గు మండలం పీఏసీఎస్ వద్ద ఇదే పరిస్థితి నెలకొంది.

తప్పిన అధికారుల అంచనాలు

జిల్లాలో 3.47 లక్షల ఎకరాల్లో సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేశారు. ఈ సారి రైతులు ఎక్కువగా వరి సాగు చేశారు. గతం కంటే పత్తి సాగును తగ్గించింది. సన్నాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుండటంతో అన్నదాతలు వరి వైపే మొగ్గు చూపారు. గత ఏడాది 1,00,608 ఎకరాల్లో వరి సాగు చేయాలని నిర్ణయించగా ఈ ఏడాది దీన్ని 1,40,238 ఎకరాలకు పెంచారు. గత ఏడాది అత్యధికంగా 1,77,735 ఎకరాల్లో పత్తి సాగు చేయాలని నిర్ణయించగా ఈ సారి 1,29,088 ఎకరాలకు పరిమితం చేశారు. వానాకాలం సీజన్ కోసం 13,917 క్వింటాళ్ల విత్తనాలు, 72,200 టన్నుల ఎరువులను అందించాలని నిర్ణయించారు. కానీ రైతులకు అవసరమైన యూరియాను అందించడంలో అంచనాలు తప్పాయి. ఈ సారి వర్షాలు విస్తారంగా కురియడంతో వరి, మొక్కజొన్న పంటల పెద్ద మొత్తంలో సాగు చేశారు. జూలై నెలాఖరుకు వర్షాలు ప్రారంభమై ఆగస్టులో సాధారణ వర్షాపాతం మించి వర్షాలు కురిశాయి. ఫలితంగా వరినాట్లు పెరిగి.. యూరియా కొరత ఏర్పడింది. వర్షాకాలం ప్రారంభంలో 20 శాతం వరి సాగు కూడ జరగలేదు. ఆగస్టు ప్రారంభం నుంచి వర్షాలు కురియడంతో వరినాట్లు ఊపందుకున్నాయి. రైతులకు కావాల్సిన యూరియాను అందించడటంలో అధికారులు విఫలమయ్యారని రైతులు మండిపడుతున్నారు.

పాఠశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

కొందుర్గు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం పాఠశాల పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ప్రకారం పనులు చేపట్టాలన్నారు. పాఠశాల నిర్మాణానికి స్థానికులు తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు కేకే కృష్ణయ్య, రాములు గౌడ్, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు గ్రామ కురుమ సంఘం


కురుమ సంఘం సభ్యులతో అచ్చన్న పాండు, ఎగ్గిడి సత్తయ్య

కందుకూరు, ఆగస్టు28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తూరు గ్రామ కురుమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి సత్తయ్య, మండల శాఖ అధ్యక్షుడు అచ్చన్న పాండు కురుమలు ప్రకటించారు. గురువారం ఉదయం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం అనంతరం మాట్లాడారు. అధ్యక్షుడిగా సి.రవితేజ, ఉపాధ్యక్షులుగా డి.అనిల్, డి.సురేష్, ప్రధానకార్యదర్శిగా డి.శివకుమార్, కోశాధికారిగా ఎస్.చెన్నయ్య, కార్యవర్గ సభ్యులుగా డి.ప్రశాంత్, డి.మధు, డి.సతీష్, డి.శివశంకర్, సలహాదారులుగా డి.నరసింహ(పెద్దకు రుమ), డి.రమేష్, డి.శ్రీనివాస్, డి.శ్రీకాంత్, డి.తిరుమపతయ్య, డి.ప్రశాంత్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులు ఎగ్గిడి జగదీశ్ కురుమ, గౌర ప్రభాకర్, దయ్యాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేర పరిశోధనకు సీసీ కెమెరాలు దోహదం

కడ్తాల్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): దోపిడీల నియంత్రణ, నేర పరిశోధనకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని సీఐ గంగాధర్ అన్నారు. రావిచెడ్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన సంతోజు విక్రాంత్ రూ.30 వేలు సమకూర్చారు. గురువారం కడ్తాల పోలీసు స్టేషన్‌లో సీఐకి అందజేశారు. విక్రాంత్‌ను సీఐ అభినందించి సత్కరించారు.

ఆమనగల్లు తహసీల్దార్‌గా మహ్మద్ ఫహీమ్ ఖాద్రి బాధ్యతల స్వీకరణ



ఆమనగల్లు, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మండల తహసీల్దార్‌గా మహ్మద్ ఫహీమ్ ఖాద్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమనగల్లు తహసీల్దార్‌గా పనిచేసిన సీహెచ్ లలిత ఆగస్టు 19న ఏసీబీ పట్టుబడి సస్పెండ్ అయ్యారు. ఆమె స్థానంలో జిల్లా కేంద్రంలోని ఎస్‌డీసీలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఫహీమ్‌ఖాద్రికి ఆమనగల్లుకు పోస్టింగ్ ఇచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. రైతుల భూ వివాదాల పరిష్కారానికి, భూ భారతి చట్టం అమలుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పేర్కొన్నారు. అనంతరం నూతన తహసీల్దార్‌ను డీటీ వినోద్ కుమార్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పలువురు నాయకులు, పలుసంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

సంక్షిప్తంగా..

తలకొండపల్లి : వెల్జాలకు చెందిన జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ముజుబుర్ రహెమాన్‌కు సీఎంఆర్ఎఫ్ కింద రూ.40,500 మంజూరయ్యాయి. గురువారం వెల్జాలలో ఆమనగల్లు ఏఎంసీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి చెక్కు ఇచ్చారు.

కేశంపేట : మండల కేంద్రంలో అల్వాల రోడ్డులో ఉన్న లక్ష్మీ నరసింహ ఏజెన్సీస్ ఫర్టిలైజర్ దుకాణంలో గురువారం యూరియా అధిక ధరలకు విక్రయించారు. ఒక బస్తా ఎమ్మార్పీ రూ.266 ఉండగా.. రూ.350కి విక్రయించారు. రైతన్నలు ఆందోళన దిగి డయల్ 100కు ఫోన్ చేశారు. విషయం తెలుసుకున్న ఏవో శిరీష దుకాణాన్ని తనిఖీ చేసి అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. షాపు యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనంగా వసూలు చేసిన డబ్బును తిరిగి ఇప్పించారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నోటీసు అందించారు. ఫర్టిలైజర్ దుకాణం అనుమతులు ఎందుకు రద్దు చేయవద్దో సూచించాలని నోటీసులో పేర్కొన్నారు.

కేశంపేట : పాపిరెడ్డిగూడలో మధులమ్మ అమ్మవారికి గురువారం పద్మశాలి కులస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి తరలి వెళ్లి కుంభం సమర్పించి పూజలు చేశారు. వర్కాల లచ్చయ్య, పల్లాటి సుధాకర్, మధునాల శివానంద్, భాస్కర్, శంకరయ్య, రవీందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : మోకిలతండాకు చెందిన వర్త్య భాస్కర్ నాయక్, నీల కూతురు స్వాతి పుట్టిన రోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రాములు, టీచర్లు ఉన్నారు.

వర్షం.. జనం బేజారు


షాద్‌నగర్ : పిల్లలను ఎత్తుకొని వాగు దాటుతున్న తండ్రి

చేవెళ్ల/శంకర్‌పల్లి/షాబాద్/షాద్‌నగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): చేవెళ్ల డివిజన్ పరిధిలో గురువారం మోస్తరు వర్షం కురిసింది. దేవరంపల్లి గ్రామం వద్ద ఈసీ వాగు కాస్త ఉధృతంగా ప్రవహించింది. రెండు రోజుల పాటు వర్షం కురవడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేందుకు ఇబ్బందిపడ్డారు. చేవెళ్ల డివిజన్ పరిధిలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ తదితర మండలాల్లో ముసురు వర్షంతో పత్తి, మొక్కజొన్న పంటలతోపాటు కూరగాయల తోటల్లో వర్షపు నిలిచింది. రైతులు నీటిని బయటకు పంపించే పనిలో నిమగ్నమయ్యారు. వర్షానికి చాలాచోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. గుంతల రోడ్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శంకర్‌పల్లి మండలంలో సాధారణ వర్షపాతం నమోదైంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లలేదు. పంటలకు సైతం నష్టం కలుగలేదు. బుధవారం 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లాలో సైతం వర్షాలు సాధారణంగా కురవడంతో పత్తేపురం వద్ద మూసీ గురువారం నెమ్మదిగా ప్రవ హించింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ, బొబ్బిలిగామ గ్రామాల్లో పత్తి చేలలో వర్షపు నీరు నిలిచింది. కాగా, సరస్వతి బిడ్డలకు గంగమ్మ తల్లి అడ్డుతగుతోంది. పాఠశాలకు వెళ్లాలంటే వాగు దాటాలి.. ఆ కష్టాలు మాకెందుకులే అనుకుంటే చదువులు సాగవు. ఎన్ని కష్టాలు వచ్చినా తమ పిల్లలు విద్యకు దూరం కాకూడదన్న ఆలోచనతో తమ పిల్లలను ఎత్తుకుని వాగు దాటించి పాఠశాలకు పంపిస్తున్న తండ్రుల నరకయాతన అంతాఇంత కాదు. ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో వరుస వర్షాలతో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై వంతెన నిర్మించాలంటూ ఏళ్ల తరబడి గ్రామస్థులు మొర పెట్టుకుంటున్నా అధికారులు, ప్రజాప్రతినిధులతో చలనం రావడం లేదంటూ అయ్యవారిపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


చేవెళ్ల : మొక్కజొన్న చేనులో నిలిచిన వర్షపు నీరు

క్రైం కార్నర్

ఎయిర్‌పోర్టులో బుల్లెట్ల కలకలం

శంషాబాద్, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం రాత్రి ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్లు దొరకడం కలకలం రేపింది. భద్రతా సిబ్బంది బుల్లెట్లు స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పంజాబ్‌లోని భవానీగర్త్‌కు చెందిన సుఖ్‌దీప్‌సింగ్(32) శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వయా అమృత్‌సర్ గుండా న్యూఢిల్లీ వెళ్లే ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన 6ఈ 6076 విమానంలో ప్రయాణం చేసేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చాడు. సాధారణ తనిఖీల్లో భాగంగా బ్యాగ్ తనిఖీ చేస్తుండగా.. 8 బుల్లెట్లు లభ్యమయ్యాయి. ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. దాంతో భద్రతా సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.